ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
మంగళవారం 9 ఏప్రిల్ 2024

నవ ఉషస్సుల ఉగాది

మామిడాకుల తోరణాలు..
మంగళనాదాలు, కోకిలమ్మ రాగాలు,
వసంతుని వలపు గీతాలు, వేపపూల వగరు
భాష్యాలను తెలిపే ఉగాది పండగ వచ్చేసింది.
కొత్త తెలుగు సంవత్సరాదికి ఘనంగా స్వాగతం
పలికేందుకు ఉమ్మడి జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు.
షడ్రుచులతో చేసే ఉగాది పచ్చడి ఈ పండుగకు
ప్రత్యేకంగా నిలవనుంది. తీయని భక్ష్యాలు
ఈ వేడుకకు మరింత ఆనందాన్ని జోడించనున్నాయి.





ఉగాది పచ్చడి విశిష్టత

ఉగాది విశిష్టత పచ్చడి. జీవితంలో మంచి చెడులు, కష్టసుఖాలు అంతర్భాగమని వాటిని ధైర్యంగా స్వీకరించడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఈ పచ్చడి అంతరార్థం. కొత్త సంవత్సరానికి గుర్తుగా కొత్త బెల్లం, చింతపండు, మామిడి కాయ, వేపపువ్వు, మిరియాలు, ఉప్పు కలిపి ఉగాది పచ్చడి తయారు చేస్తారు. ఈ షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడికి విశిష్టత ఉంది. తీపి, చేదు, కారం, ఉప్పు, పులుపు వగరు రుచులు విచారం, సంతోషం, కోపం, భయం, అయిష్టత, ఆశ్చర్యానికి గుర్తుగా సూచిస్తాయి.

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్/ఆమనగల్లు, ఏప్రిల్ 8 : శుభకృత్ నామ సంవత్సరం ముగిసింది. తెలుగు సంవత్సరాది.. ఉగాది పండగ ప్రారంభంతో నేటి నుంచి శ్రీక్రోధి నామ సంవత్సరంలో అడుగు పెట్టనున్నారు. అందరి జీవితాల్లో కోటి కాంతులు నిండాలని కోరుకుంటూ నేడు 'ఉగాది'ని అత్యంత ఘనంగా నిర్వహించుకునేందుకు ఉమ్మడి జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు. వివిధ ప్రాంతాల్లో పంచాంగ పఠనాలు, పచ్చళ్ల పంపిణీ, ఆలయాల్లో ప్రత్యేక పూజల కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉగాది పండగను పురస్కరించుకుని ఆలయాలకు రంగులు, సున్నం వేసి ముస్తాబు చేశారు.

దొరకని వేప పువ్వు

ఉగాది నాటికి ఆకురాలి కొత్త చిగుళ్లు వేయడంతో పాటు పూత పూయాల్సిన వేప చెట్లకు పూత లేదు. కొత్తగా చిగురించినప్పటికీ పూత మాత్రం పూయలేదు. ఒకప్పుడు ఉగాది వచ్చిందంటే ఇంటి ఆవరణలోనే, ఇంటి పక్కనే దొరిక వేపపువ్వు దొరికేది. నేడు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పచ్చడికి కరువైన మామిడి..

ఉగాడి పచ్చడిలో ఉపయోగించే మామిడి కాయలు ఈ సారి కరువైంది. పూత నిలవ లేదు. పింద ఎదగ లేదు. ఈసారి మామిడి కాయల కొరత ఏర్పడింది. కిలో మామిడి రూ.150-200 వరకు విక్రయిస్తున్నారు.

నేడు వైభవంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు



పంచాంగ శ్రవణం.. ప్రాధాన్యం

ఉగాది పండగ అంటే అందరికీ టక్కున గుర్తుకు వచ్చేది ఉగాది పచ్చడి, పంచాగ శ్రవణం. నేడు క్రోధి నామ సంవత్సర ఉగాది పండగను జరుపుకోనున్నారు. అందుకే ఉగాది పండుగైన తొలిరోజున ఆలయాల్లో లేదా ఆధ్యాత్మిక ప్రాంతాల్లో పండితులు పంచాంగ శ్రవణ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ సమయంలో వచ్చే ఏడాది వరకు తమ రాశి ఫలాలు, గ్రహాల స్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకుంటారు. కొత్త సంవత్సరంలో పాడిపంటలు, వాతావరణ అనుకూలతలు, ఆదాయ, వ్యయాలు, గ్రహానుగ్రహ ఫలాలు తెలుసుకుంటారు.



ఉగాది పండగ శుభాకాంక్షలు



శశాంక, జిల్లా కలెక్టర్

ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ శశాంక, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జిల్లా ప్రజలకు ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధినామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి శుభాలు చేకూరాలని వారు ఆకాంక్షించారు.



సబితారెడ్డి, మాజీ మంత్రి

ఎన్నికలు సజావుగా జరిగేందుకు
రాజకీయ పార్టీలు సహకరించాలి

- నామినేషన్ల దాఖలుకు నిబంధనలు పాటించాలి
- జిల్లా ఎన్నికల అధికారి శశాంక

రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 8 : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ శశాంక కోరారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని ఆర్డీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, నోడల్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ స్థానం నుంచి పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ల దాఖలు సమయంలో పాటించాల్సిన నిబంధనలపై అవగాహనకల్పించారు. నామినేషన్ ఫారం2-ఎ రిటర్నింగ్ అధికారి నుంచి ఉచితంగా పొందొచ్చన్నారు. రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్వో కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు.

ఈ నెల 18 నుంచి నామినేషన్లు..

ఈ నెల 18 నుంచి ఆర్వో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తామని, ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. సెలవు రోజు, ఆదివారాన్ని మినహాయించి ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. ప్రతీ అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చని చెప్పారు. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులకు పోటీ చేసే నియోజకవర్గంలోని ఎవరైనా ఒక్క ఓటరు నామినేషన్‌ను ప్రతిపాదిస్తే సరిపోతుందన్నారు. రిజిష్టర్డ్ పార్టీ, స్వతంత్ర అభ్యర్థులకు లోక్‌సభ నియోజకవర్గంలోని 10 మంది ఓటర్లు ప్రతిపాదించాల్సి ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు ఒక పాస్‌పోర్టు సైజు ఫొటోను అఫిడవిట్‌పై అతికించాలని, నామినేషన్ పత్రంపై స్టాంప్ సైజు ఫొటో అతికించాలన్నారు. పోటీ చేసే అభ్యర్థులు వేరే పార్లమెంటు సెగ్మెంట్‌కు చెందినవారైతే తప్పనిసరిగా వారి అసెంబ్లీ సెగ్మెంట్ ఈఆర్వో నుంచి ఓటరు ధ్రువీకరణ పత్రం సమర్పించాలన్నారు. గుర్తింపులేని పార్టీల/స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ ఫారంలోని పార్ట్-3సి కాలంలో ఎన్నికల సంఘం సూచించిన గుర్తుల్లో ఏవేని మూడింటిని ప్రాధాన్యత క్రమంలో రాయాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా కొత్త బ్యాంక్ అకౌంట్ తెరవాలని, దీని ద్వారానే ఎన్నికల ఖర్చుల లావాదేవీలను నిర్వహిస్తూ వివరాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాలన్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చు గరిష్టంగా రూ.95లక్షలని, బ్యాంక్ లావాదేవీల ఆధారంగానే ఎన్నికల వ్యయాన్ని లెక్కిస్తామని తెలిపారు. బ్యాంక్ అకౌంట్ తెరిచేందుకు ఇబ్బందులు ఎదురైతే తమకు తెలియజేయాలని సూచించారు. అభ్యర్థులపై ఏవైనా క్రిమినల్ కేసులుంటే నామినేషన్ పత్రం పార్ట్-3ఎలో వివరాలను పొందుపర్చాలన్నారు. నామినేషన్ దాఖలుకు అభ్యర్థి, లేదా వారిని ప్రతిపాదించిన వారే హాజరవ్వాలని చెప్పారు. అభ్యర్థులెవరైనా గత పదేళ్ల కాలంలో ప్రభుత్వ క్వార్టర్లలో నివాసం ఉంటే నీటి, కరెంటు బిల్లుల నో డ్యూ సర్టిఫికెట్ జతపర్చాలన్నారు. నామినేషన్ నింపే సమయంలో సహాయపడేందుకు ఆర్వో కార్యాలయం వద్ద హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు. నామినేషన్లను ఈ నెల 26న పరిశీలిస్తామని, నామినేషన్ల ఉపసంహరణకు 29వ తేదీ వరకు గడువు ఉందని శశాంక వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

సభలు, సమావేశాలకు ముందస్తు దరఖాస్తులు

ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ర్యాలీలకు దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలన్నారు. కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు వంటివి ముద్రించే విషయంలో ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 127-ఎ సూచనలు పాటించాలన్నారు. ఎన్నికల ప్రచార ప్రకటనలు, ప్రచార అంశాలు, ఎల్ఈడీ డిస్‌ప్లే కంటెంట్‌కు ఎంసీఎంసీ అనుమతి పొందాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులు, వాహనాలకు సహాయ రిటర్నింగ్ అధికారుల(ఏ.ఆర్.ఓ) అనుమతి తీసుకోవాలని, లోక్‌సభ నియోజకవర్గం పరిధి మొత్తంలో నిర్వహించే ప్రచార కార్యక్రమాలు, ఎల్.ఈ.డీ వాహనాలు, చాపర్, హెలీప్యాడ్, హెలికాప్టర్ వంటి వాటికి అనుమతి ఆర్వో నుంచి పొందాలని సూచించారు. అనుమతులుకు కనీసం 48గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో డీఆర్వో సంగీత, రాజేంద్రనగర్ ఏఆర్వో వెంకటరెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

రేపు 5కే రన్

ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ఓటర్లలో అవగాహన పెంపొందించేందుకు స్వీప్‌లో భాగంగా శేరిలింగంపల్లిజోన్‌లో ఈ నెల 10న 'నేను తప్పక ఓటు వేస్తా.' అనే నినాదంతో 5కే రన్ నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. ఈ నెల 10న ఉదయం 10గంటలకు 5కే రన్ కొండాపూర్ బొటానికల్ గార్డెన్ వద్ద ప్రారంభమై, హైటెక్స్ రోడ్ మీదుగా మెటల్ చార్మినార్ వరకు వెళ్తుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు 5కే రన్‌లో పాల్గొని ప్రజాస్వామ్య ఖ్యాతిని చాటాలన్నారు. అన్ని శాఖల అధికారులు, డ్వాక్రా సంఘాల సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, యువతీ యువకులు భారీ సంఖ్యలో 5కే రన్‌లో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీఈవో వికాస్‌రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రోస్, జాయింట్ సీఈవో సర్ఫ్‌రాజ్ అహ్మద్, తదితరులు పాల్గొంటారని కలెక్టర్ వివరించారు.

కొడంగల్ నుంచి
50వేల మెజార్టీ ఇవ్వాలి

- పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

వికారాబాద్, ఏప్రిల్ 8(ఆంధ్ర జ్యోతి) :మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంపరిధిలోకి వచ్చే కొడంగల్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో 50వేల మెజార్టీ తగ్గకుండా ఆధిక్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని సోమవారం కొడంగల్‌లోని తన నివాసంలో పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, పార్టీ పరిశీలకుడు సంపత్‌కుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డితో కలిసి రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలు, రెండు మునిసిపాలిటీల ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో వేర్వేరుగా సమీక్ష నిర్వహించారు. మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభమైన సమీక్ష రాత్రి 7గంటల వరకు కొనసాగింది. అనంతరం సీఎం తన నివాసానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. కొడంగల్‌లో కాంగ్రెస్‌ను ఓడించి రేవంత్‌రెడ్డిని కింద పడేయాలని కొన్ని శక్తులు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. కొడంగల్‌లో దెబ్బకొట్టేందుకు పన్నాగాలు పన్నుతున్నారని, ఇదంతా రేవంత్‌రెడ్డిని దెబ్బతీయడం కాదని కొడంగల్ అభివృద్ధినే దెబ్బతీయడమేనని అన్నారు. కొడంగల్ నియోజకవర్గంపై జరిగే కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలని, కాంగ్రెస్ కార్యకర్తలు మరో రేవంత్‌రెడ్డిగా మారి పనిచేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. తాను ఎక్కడున్నా తన గుండె చప్పుడు కొడంగలేనని స్పష్టం చేశారు. తనతో కొట్లాడే హక్కు.. తనతో పట్టుపట్టి పని చేయించుకునే అధికారం మీకున్నదని ఆయన ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో పేర్కొన్నారు. నియోజకవర్గానికి మెడికల్, ఇంజినీరింగ్, వెటర్నరీ, నర్సింగ్ జూనియర్, డిగ్రీ కాలేజీలు తెచ్చుకున్నామని, వందల కోట్లతో తండాలకు రోడ్లు మంజూరు చేసుకున్నామని, రూ.4వేల కోట్లతో నారాయణపేట్ - కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తెచ్చుకున్నామనే విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కొడంగల్‌లో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్రూం ఇచ్చిందా? అని ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో లోక్‌సభ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డికి కొడంగల్ నియోజకవర్గం నుంచి 50వేల ఓట్ల మెజారిటీ ఇవ్వాలన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో కొడంగల్ నుంచి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రశాంత్, ఎండీ యూసుఫ్ పాల్గొన్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

దంచి కొడుతున్న ఎండలు

- పుట్టపహాడ్‌లో 40.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు



రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 8 : రోజురోజుకూ ఎండ తీవ్రత పెరిగిపోతోంది. ఉదయం 8 అయిందంటే చాలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంటోంది. మధ్యాహ్నం రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. వేసవి ఎండలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సోమవారం ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా వికారాబాద్ జిల్లా పుట్టపహాడ్‌లో 40.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి ప్రాంతంలో 39.8 డిగ్రీలు, మేడ్చల్ జిల్లా ఉప్పల్ పరిధి మారుతీనగర్‌లో 39.4 డిగ్రీల చొప్పున అత్యధిత ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



రంజాన్ వేళలు

ఇఫ్తార్ - మంగళవారం
సాయంత్రం - 6:36

సహర్ - బుధవారం
ఉదయం - 4:42

మొండిగౌరెల్లిలో
భూ సర్వేను అడ్డుకున్న రైతులు

- రెండు గంటల పాటు చర్చించినా వినిపించుకోని వైనం
- సర్వే చేయకుండానే వెనుదిరిగిన అధికారులు

యాచారం, ఏప్రిల్ 8: మండల పరిధి మొండిగౌరెల్లిలోని సర్వే నంబర్లు 19, 68, 107, 2, 169,1 27లలో గల ప్రభుత్వ భూముల సర్వేకు వెళ్లిన సర్వేయర్లను, రెవెన్యూ సిబ్బందిని పలువురు రైతులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సర్వే నంబర్లలోని కొంత భూమిని ప్రభుత్వం గతంలో పేదలకు అసైన్ చేసింది. ఇక్కడ ప్రభుత్వ భూమి మొత్తం 1,502 ఎకరాల 16గుంటలు ఉండగా 716ఎకరాల 14గుంటల భూమిని అసైన్ చేశారు. 786ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలో ఉంది. పేదలకు పంచగా మిగిలిని భూమిని సర్వే చేసి నివేదిక ఇవ్వాలని టీఎస్ఐఐసీ అధికారులు రెవెన్యూ అధికారులను కోరారు. సోమవారం ఇబ్రహీంపట్నం డివిజన్ సర్వే అధికారి శశిధర్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు మురళీకృష్ణ, రామకృష్ణ, మండల సర్వేయర్ మధుసూదన్‌రెడ్డిలు భూముల సర్వేకు టీ-పన్ పరిశీలిస్తుండగా 50మంది రైతులు అక్కడికి చేరుకున్నారు. ఈ భూములు సర్వే చేయొద్దని, ఈ భూముల్లో క్రషర్లు పెడతారా? కంపెనీలకు భూములిచ్చేందుకే సర్వే చేస్తున్నారా? అని అధికారులను ప్రశ్నించారు. తరాలుగా ఈ భూములు సాగు చేసుకుంటున్న తమకు అన్యాయం చేయొద్దని రైతులన్నారు. మొదట సర్వే చేసి, తరువాత మాట్లాడదామని రైతులకు అధికారులు చెప్పినా విన్పించుకోలేదు. అధికారులు 2గంటల పాటు రైతులను సముదాయించారు. ప్రభుత్వం ఈ భూముల జోలికి రావొద్దని, భూమి లేని రైతులు, కూలీలు ఈ భూమిలో పశువులు, మేకలు, గొర్రెలు మేపుకొని బతుకుతున్నారని గ్రామస్తులు అన్నారు. మరోసారి ఈ భూముల సర్వేకు రావొద్దని అధికారులను వేడుకున్నారు. తమను ఆదుకోవాలని డివిజనల్ సర్వే అధికారి శశిధర్‌కు వినతిపత్రమిచ్చారు. దీంతో చేసేదేం లేక అధికారులు యాచారం వెళ్లిపోయారు.



సర్వే నంబర్ 19లో భూమి నక్షను పరిశీలిస్తున్న సర్వేయర్లు



రైతుతో మాట్లాడుతున్న సర్వే అధికారి

నేడు ముచ్చింతల్‌కు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

- ఉగాది ఉత్సవాల్లో పాల్గొననున్న గవర్నర్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 8: శంషాబాద్ మండల పరిధి ముచ్చింతల్‌లో గల స్వర్ణభారత్ ట్రస్ట్‌లో మంగళవారం జరిగే ఉగాది ఉత్సవాల్లో రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొంటారని ట్రస్ట్ సభ్యులు సోమవారం పేర్కొన్నారు. నేటి ఉదయం 8గంటలకు ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే ట్రస్ట్‌లో శిక్షణ తీసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ ఉంటుందని పేర్కొన్నారు.

పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కేశంపేట, ఏప్రిల్ 8 : మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న పంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కేశంపేట మండల పరిషత్ కార్యాయంలో పంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. మూడు నెలలుగా వేతనాలు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కార్మికులకు వారాంతపు సెలవులు ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జంగయ్య, అంజయ్య, యాదయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉగాది శుభాకాంక్షలతో

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00, 11.45,12.45,2.00,2.45,3.45, 5.00,7.35,8.00,10.35,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50, 3.45,4.05,7.00,7.20,10.15,10.35
జిపిఎస్ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10, 3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25, 4.10,7.00,7.35,10.30,11.00
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	సినీటౌన్ - మియాపూర్

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
SVC జెమిని 70ఎంఎం - మంచిర్యాల

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఉగాది శుభాకాంక్షలతో

విజయవంతమైన 2వ వారం




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,1.30,4.00,6.30,9.00,11.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.55,1.40,4.10,7.55,10.45
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,4.25,7.25,10.25
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,11.00,2.00,5.00,8.00,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,1.05,4.45,7.30,11.10
జిపిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.05,1.00,2.05, 4.00,7.00,8.00,10.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.05,1.05,4.05,4.50,7.50,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.15,4.15,4.50,7.50,10.50
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.40,2.00,8.10,11.15
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,1.40,1.55,4.50,7.40,11.15
సినిమాస్ - బాలానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
సినిమాస్ - చందానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
సినీటౌన్ - మియాపూర్ 10.05,1.05,4.45,7.30,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.00,4.45,7.20,10.30
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.30,10.30

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్	మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - బాలానగర్
జిపిఎస్ఎమ్ - మదీనగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్

ఏషియన్ - వరంగల్	గీతా - నిజామాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్	భవాని 70 - కొత్తకోట
శ్రీదేవి - హన్మకొండ	వేణుమాల్ - నిజామాబాద్	శ్రీనివాస 70 - నర్సాపూర్	భువనేశ్వరి 70 - ఐజా
శ్రీనివాస - కరీంనగర్	సినిమాస్ - ఆర్మూర్	నేషనల్ 70 - కల్వకుర్తి	మరియు మీ అభిమాన థియేటర్లలో

SHIVA SAI FILMS 9030161717

ఉగాది శుభాకాంక్షలతో

A NEW AGE CRIME COMEDY నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am	తార్నాక - ఐమాక్స్ 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50	సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm	సినిమాస్ - చందానగర్ 1.00,8.00

GLOBAL CINEMAS RELEASE

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	మిరాజ్ సినిమాస్ - చందానగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	సినీటౌన్ - మియాపూర్

GLOBAL CINEMAS RELEASE

ఉగాది శుభాకాంక్షలతో

ADVENTUROUS BLOCKBUSTER నేడే చూడండి



రాజధాని 70 ఎ/సి - దిల్ సుఖ్ నగర్ 11.15,2.15,6.15,9.15	ఇంద్ర పద్మావతి 70- కాచిగూడ 9.15 pm
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15	అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్
	కుమార్ 70 ఎ/సి - కాచిగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,3.50,8.40	ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,7.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.50,7.45,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,4.25,7.20,10.20	జిపిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,8.00,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30,7.50,10.50	నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35,7.55,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.30,2.30,8.05,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,5.00,10.40	సినిమాస్ - బాలానగర్ 11.00,7.50,10.40
ఆర్.కె. - బంజారాహిల్స్ 2.35,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.10,8.20,11.20	సినిమాస్ - చందానగర్ 11.00,7.50,10.40
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.25,8.00,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.10,8.20,11.10	సినీటౌన్ - మియాపూర్ 2.35,11.00
గలేరియా - పంజాగుట్ట 10.45,8.00,11.00	మంత్రామాల్- అత్తాపూర్ 11.20,8.20,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.35,11.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 2.10,7.50,10.50	సుధా - శాలిబండ 2.10,8.20,11.10	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,10.45
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.05,7.50,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.20,7.45,10.35	మూవీటైమ్ - అమీర్‌పేట 7.15 pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 11.15,8.00,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.30,4.25,7.30,10.20	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.45,7.45
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.50,4.40,10.30	సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00,4.35,7.30,10.40	ప్లాజా - సనత్‌నగర్ 7.45 pm
అట్రియమ్ - గచ్చిబౌలి 2.25,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 11.00,4.35,7.40,10.30	టివోలి - సికింద్రాబాద్ 12.00,8.00
ఎఎంబి నోమ - మల్లాపూర్ 10.50,4.40,10.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.05,4.35,7.25,10.30	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.15,2.30,6.30,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,7.35,10.30	ఏషియన్ రాధిక - కాప్రా 4.25,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45,7.30,10.30
		మూవీమ్యాక్స్ - మౌలాలి 1.15,7.45
		జె.పి.సినిమాస్ - చందానగర్ 11.05,1.40,7.35,10.35

సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES జగదాంబ 70- ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

కార్యకర్తల కృషితోనే అధికారంలోకి వచ్చాం

» ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి వేం నరేందర్‌రెడ్డి

పరిగి, ఏప్రిల్ 8: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టఫలితంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, వచ్చే ఎన్నికల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి అన్నారు. పరిగి ఎమ్మెల్యే టీ.రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం పరిగిలోని ఏబీఎస్ ప్లాజాలో జరిగిన నియోజకవర్గస్థాయి బూత్ ఇన్‌చార్జిల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 15 ఎంపీ సీట్లు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి వివాద రహితుడని, నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి అని చెప్పారు. ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలు చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని తుక్కుగూడ నుంచే శ్రీకారం చుట్టి అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంనూ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్లమెంట్, నియోజకవర్గ, మండలాల వారీగా క్లస్టర్లుగా ఏర్పాటు చేసుకుని పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అదేశాలతో కమిటీలు సమన్వయంతో పని చేస్తే కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు.

పార్టీల చూపు రేవంత్ వైపే: రంజిత్‌రెడ్డి

రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు సీఎం రేవంత్‌రెడ్డి వైపే చూస్తున్నాయని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి జి.రంజిత్‌రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి గుండె ధైర్యం ఉన్న నాయకుడని, కసి,పట్టుదలతో ముందుకుసాగే నేతగా అని అన్నారు. రేవంత్ నాయకత్వంతోనే రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 140కోట్ల జనాభా ఉన్న దేశంలో పేదరికం కూడా అదేస్థాయిలో ఉందన్నారు. దీనికి కారణం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అండగా నిలిచే ప్రభుత్వమని ఆరోపించారు. బీజేపీకి ఎన్నికల్లో చెప్పుకోవడానికి ఏం లేదని, రామాలయం పేరుతో రాజకీయం చేస్తోందని విమర్శించారు. దీన్ని ప్రజలు కూడా గమనిస్తున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు రెండూ సమానంగా జరగాలన్నారు. తాను విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ఇక బీఆర్ఎస్‌ను ప్రజలు పక్కన పెట్టారని ఆ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని పునరుద్ఘాటించారు. మరోసారి చేవెళ్ల ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏవ్యక్తి ఫోన్ చేసినా వెంటనే అక్కడ వాలుతానని చెప్పారు.

కాంగ్రెస్‌లో చేరికలు

బీఆర్ఎస్ నాయకులు పూడూరు మండల పీఏసీఎస్ మాజీచైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ సౌమ్య, నాయకులు అనంతరాంలు తదితరులు 30మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆపార్టీకి రాజీనామా చేసి సోమవారం పరిగిలో జరిగిన సమావేశంలో పార్లమెంట్ ఇన్‌చార్జి వేం నరేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి జి.రంజిత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

కొండాపైవంగ్యవాఖ్యలు

పరిగి కార్యకర్తల వేదికగా చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థి జి.రంజిత్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. చేవెళ్ల నుంచి ఇద్దరం ఐదేళ్ల చొప్పున పనిచేశామని కొండా ఒక్కరోజైనా గ్రామాలను సందర్శించారా? అని ప్రశ్నించారు. కనీసం నియోజకవర్గ పరిధిలోనే ఆయన కనిపించ లేదని విమర్శించారు. తాను ఐదేళ్లలో తన బిజినెస్ ఆఫీసుకు వెళ్లకుండా ప్రజల్లో ఉన్నానని చెప్పారు. కొండా ఆస్పత్రులకు వెళ్లే ప్రజలు డిస్కౌంట్ అడిగితే నీది ఏపార్టీ అని అడుగుతారని ఎద్దేవా చేశారు. మీ పార్టీయే సార్.. అని చెప్పినా నీవు మా పార్టీ కావని డిస్కౌంట్ ఎందుకు ఇస్తానని తప్పించుకునే నాయకుడు కొండా అని విమర్శించారు. కొండాను కలవాలంటే అపాయింట్‌మెంట్ తీసుకోవాలంట, జనమే కొండాకు రిటైర్‌మెంట్ ఇస్తారంటూ వ్యగ్యాస్త్రాలను సంధించారు. తాను బీఆర్ఎస్ ఎంపీగా పార్టీలకతీతంగా అందరికీ సాయం చేశానని, ఇక మీదట అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎన్నికల ముందే రాజకీయాలు చేయాలని, గానీ, ఐదేళ్లపాటు రాజకీయం చేయరాదని సూచించారు.

రెండు ప్రాజెక్టులతో పరిగికి సాగునీరు: రామ్మోహన్‌రెడ్డి

పరిగికి చేవెళ్ల ప్రాణహిత, పాలమూరు ఎత్తిపోతల ద్వారా సాగనీరు తీసుకొస్తామని పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఒప్పించి రెండు నదీజలాలను అక్కడ కలిసేలా నిర్మిస్తామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసిన పట్టుదలతోనే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వంద రోజుల్లోనే అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో ఐదునెలల వరకు కనీసం క్యాబినెట్ సమావేశం కూడా నిర్వహించలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎంతోపాటు, మంత్రులు, ఎమ్మెల్యేలు 24గంటలు పనిచేస్తున్నామని తెలిపారు. ప్రప్రథమంగా గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణపనులు చేపడుతున్నామని చెప్పారు. కార్యకర్తలకు పనితో పాటు, ఏ ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాలు సంపూర్ణంగా అమలుచేస్తామన్నారు. పరిగికి ట్రిబుల్‌ఆర్, వికారాబాద్‌కు మెట్రోలైన్ తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అప్పా నుంచి మన్నెగూడ వరకు నాలుగులేన్ల రోడ్డును త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. కరెంట్ బిల్లులు ఎవరూ చెల్లించరాదని, ఎన్నికలకోడ్ పోగానే జీరోబిల్లులు ఇప్పిస్తామని తెలిపారు. గ్రామాల్లో త్వరలోనే ఐదుగురి సభ్యులతో ఇందిరమ్మ కమిటీలు వేసి ప్రభుత్వ పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. కమిటీలు సిఫారసు చేసిన వారికే ప్రభుత్వ పథకాల్లో లబ్దిదారుల ఎంపిక ఉంటుందన్నారు. కార్యకర్తలు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, ఆ పార్టీలోని నాయకులంతా కాంగ్రెస్‌లో చేరాలని కోరారు. ఈ సమావేశంలో పీసీసీ కార్యదర్శి రాములు, సభ్యులు టి.రిత్విక్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణ, కార్యదర్శులు బి.భీంరెడ్డి, కె.హన్మంత్‌ముదిరాజ్, కద్మూరు ఆనందం, కొమిరె రాచంద్రయ్య, బ్లాక్ వన్, టు కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దాంతి పార్థసారథి, భరత్ కుమార్, కులకచర్ల, దోమ ఎంపీపీలు సత్యహరిశ్చంద్ర, అనసూయ, పట్టణ అధ్యక్షుడు ఇ.కృష్ణ, పరిగి, పూడూరు, కులకచర్ల, చౌడాపూర్, దోమ, గండీడ్, మహ్మదాబాద్ మండలాల పార్టీ అధ్యక్షులు బి.పరుశరాంరెడ్డి, సురేందర్, బీఎస్ ఆంజనేయులు, అశోక్, విజయ్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, కేఎం నారాయణ, వైఎస్ ఎంపీపీలు కె.సత్యనారాయణ, జి.రాధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి



మాట్లాడుతున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

కాంగ్రెస్‌పై ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయి

» బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 8 : కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలను నమ్మి మోసపోయిన ప్రజలకు నాలుగు నెలల్లోనే ఆ పార్టీపై భ్రమలు తొలగిపోయాయని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నంలోని ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలోనే పల్లెలు, పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందాయన్నారు. కాంగ్రెస్ రావడంతోనే కరువు వచ్చిందని ప్రజలకు తిరిగి అవస్థలు మొదలయ్యాయని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా ఏ ఒక్క గ్యారంటీ అమలుకాలేదని ఎద్దేవా చేశారు. రబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ విజయంకోసం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ నెల 12న బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కృపేష్, జడ్పీటీసీ చిన్నోల్ల జంగమ్మ, ఆ పార్టీ మండలాధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, కిషన్‌గౌడ్, చీరాల రమేష్, రమేష్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకట్‌రెడ్డి, జంగయ్య, దామోదర్ తదితరులున్నారు.

ఉపాధి డబ్బులు విడుదల చేయాలి

కందుకూరు, ఏప్రిల్ 8 : జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వెంటనే కూలీ డబ్బులను విడుదల చేయాలని వారికి సంవత్సరానికి రెండు వందల రోజులు పని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంకగళ్ల కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం నాయకులతో కలిసి ఎంపీడీవో సరితకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని, మంచినీటి వసతి, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.

రేపు డీఎంహెచ్‌వో కార్యాలయంలో వాక్‌ఇన్ ఇంటర్వ్యూ

రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 8: మహేశ్వరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, గౌరవ వేతనం ప్రాతిపదికన పోస్టులను భర్తీ చేస్తామని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తాత్కాలిక ప్రాతిపదికన గౌరవ వేతనం ఆధారంగా సీనియర్ రెసిడెంట్‌లు, ట్యూటర్ పోస్టుల నియామకానికి అభ్యర్థుల నుంచి 2024 మార్చి 31 వరకు దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. 34 పోస్టుల భర్తీకి ఈ నెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు శివరాంపల్లిలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో వాక్‌ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తామని ఆయన చెప్పారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆయన కోరారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఓటర్లు

ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి

కొత్తూర్, ఏప్రిల్ 8 : ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని స్థానిక ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్ బాలాజీ సూచించారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు ఓటు హక్కుపై అవగహన కల్పించేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం కొత్తూర్‌లో ర్యాలీ నిర్వహించి, చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. ఆనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్, కమిషనర్ మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రతీ ఒక్కరు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయించుకుని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

» అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీను



ఆమనగల్లు, ఏప్రిల్ 8 : లోక్‌సభ ఎన్నికల నిర్వాహణకు కల్వకుర్తి నియోజకవర్గంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు లోక్‌సభ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో శ్రీను తెలిపారు. సజావుగా, శాంతియుతంగా ఎన్నికల నిర్వాహణకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఆమనగల్లు మండలంలో సోమవారం శ్రీను పర్యటించి పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 2,43,750 మంది ఓటర్లకు 262 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 9 చోట్ల ఓటర్లకు అనుగుణంగా అనుబంధ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఎన్నికల కమిషన్ అనుమతికి నివేదించినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వాహణ కోసం ఇప్పటికే 1,121 మంది పీవో, ఏపీవో, ఓపీవోలను నియమించి వారికి మొదటి విడత శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండి, ఓటు హక్కు లేని వారు ఈనెల 15 వరకు నమోదు చేసుకోవచ్చని సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 9 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



చేవెళ్ల, ఏప్రిల్ 8 : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని శంకర్‌పల్లి మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు చెప్పారు. సోమవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవచ్చన్నారు. గ్రేడ్ -1 ధాన్యానికి రూ. 2,203, సాధారణ గ్రేడ్ రకానికి రూ.2183 చొప్పున ప్రభుత్వం ధర నిర్ణయించిందన్నారు. వరి కోత అనంతరం రైతులు వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ధాన్యం నాణ్యతను పరిశీలించిన అనంతరం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను తమ వెంట తీసుకురావాలని చెప్పారు. ధాన్యం డబ్బులను బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఇన్‌చార్జి ప్రవీణ్‌రెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

» జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్, ఏప్రిల్ 8: ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సజావుగా నిర్వహించాలన్నారు. ఈనెల 25 నుంచి మే2వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు, అదేవిధంగా 2.30గంటల నుంచి 5.30గంటల వరకు రెండు దఫాలుగా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓపెన్ టెన్త్‌కు సంబంధించి వికారాబాద్‌లో రెండు, తాండూరులో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వాటిలో 691 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఓపెన్ ఇంటర్ పరీక్షలకు వికారాబాద్‌లో మూడు, తాండూరులో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 1095 మంది పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతిలేదన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల సమ కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష సమయాలను బట్టి విద్యార్థుల సౌకర్యార్థం బస్సులను నడిపించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈవో రేణుకాదేవి, డీఎంహెచ్‌వో పల్వన్‌కుమార్, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ రాంరెడ్డి, విద్యుత్‌శాఖ డీఈ సత్యనారాయణ, డిప్యూటీ పోస్ట్ మాస్టర్ రమేష్, పోలీస్, ఆర్టీసీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌కు ఫైర్ ఇంజన్ మంజూరు

షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్ 8 : షాద్‌నగర్ ఫైర్ స్టేషన్‌కు మరో ఫైర్ ఇంజన్ మంజూరైంది. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం విపత్తు నిర్వాహణ, ఫైర్ సర్వీసెస్ శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డితో సమావేశమయ్యారు. షాద్‌నగర్ పారిశ్రామిక ప్రాంతమని ఇక్కడ మొదటి నుంచి ఒకే ఫైర్ ఇంజన్ ఉందని నాగిరెడ్డి దృష్టికి ఎమ్మెల్యే తీసుకువచ్చారు. అధనంగా మరో వాహనం కావాలని కోరగా వెంటనే ఆయన మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ అగ్ని మాపక శాశ్వత భవన నిర్మాణానానికి కృషి చేయాలని, సిబ్బంది కొరత లేకుండా చూడాలని కోరారు.



ఫైర్ ఇంజన్ మంజూరు పత్రం అందుకుంటున్న ఎమ్మెల్యే శంకర్



పంచాంగం కరపత్రాలను విడుదల చేస్తున్న సీఎం

అర్చకుల సమస్యలు పరిష్కరించాలి

కొడంగల్, ఏప్రిల్ 8: తమ సమస్యలను పరిష్కరించాలని దూపదీప నైవేద్య అర్చకులు సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సోమవారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన సమావేశానికి సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా కొడంగల్‌లో తన స్వగృహంలో అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు సీఎంకు తమ సమస్యలను వివరించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు అర్చకులు తెలిపారు. అనంతరం దూపదీప నైవేద్య అర్చకుల సంఘం వారు రూపొందించిన ఉగాది పంచాంగ పోస్టర్‌ను సీఎం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, దూపదీప నైవేద్య అర్చకసంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు లోకూర్తి జయతీర్థ చారి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

భూకబ్జాదారుడిని పార్టీలో ఎలా చేర్చుకుంటారు?

ఘట్‌కేసర్, ఏప్రిల్ 8: చౌదరిగూడ మాజీ సర్పంచులు భైరు రమాదేవి, రాములు గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చు కోవడంపై కాంగ్రెస్ కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. చౌదదరిగూడ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన మక్తలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కట్ట అంజనేయులు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్, మాజీ పంచాయతీ సభ్యులు పసులాది నర్సింగ్ రావు, ఆర్ బోజిరెడ్డి, నాయకులు సిద్దగోని నర్సింహ గౌడ్, దామోదర్‌రెడ్డి, ముద్దమేశ్వర్, ధన్‌రాజ్, క్రాంతి. లక్ష్మణ్ తదితరులు మాట్లాడారు. భూకాబ్జాదారులను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి 10ఏళ్లుగా కాంగ్రెస్ కార్యకర్తలను అనుక్షణం తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన వ్యక్తిని పార్టీలో చేర్చుకోవడంపై మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన చౌదరిగూడ మాజీ సర్పంచులు భైరు రమాదేవి, భైరు రాములు గౌడ్‌లను పార్టీలో చేర్చుకోవద్దని కాంగ్రెస్ అధిష్టానంకు సూచించినట్లు తెలిపారు. అయిన సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో చేర్పించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భైరు రాములుగౌడ్ కాంగ్రెస్ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టించి, పలుమార్లు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలతో శవయాత్రలు చేయించాడని గుర్తుచేశారు. స్థానిక నాయకులకు కాదని ఆయన అనేక మందితో రాయబారాలు నడిపి పార్టీలో చేరడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఉపాధి పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలి

» అడిషనల్ డీఆర్‌డీవో శైలజ

కందుకూరు, ఏప్రిల్ 8 : ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అడిషనల్ డీఆర్‌డీవో శైలజ సూచించారు. కొలతల ప్రకారం పూర్తిస్థాయిలో పనులను చేయాలని, తక్కువ పనిచేస్తే కూలీ డబ్బులు తగ్గుతాయని ఆమె తెలిపారు. సోమవారం మండలంలోని జైత్వారం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించి, కూలీలతో పాట్లాడారు. ఏప్రిల్ 1 నుంచి ఉపాధి కూలీని రోజుకు రూ.300వందలకు పెంచడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులు సూచించిన మేరకు పనులు చేయాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున ఉదయం 6గంటల నుంచి 10 వరకు పనులు చేపట్టాలని కొలతకన్నా పని తగ్గితే అదే రోజు సాయంత్రం పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆ గ్రామంలో గల నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీవో సరిత, ఏపీవో రవీందర్‌రెడ్డి, టీఏలు రవికుమార్, తిరుపతిరావు, ఫీల్డ్‌అసిస్టెంట్, కూలీలు ఉన్నారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న శైలజ, సరిత



పాంబండలో తాగునీటి బాటిల్స్ పంపిణీ చేస్తున్న సభ్యులు

కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు తాగునీటి బాటిళ్ల పంపిణీ

కులకచర్ల, ఏప్రిల్ 8: చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం కులకచర్ల మండలంలోని బండవెల్కిచర్ల పాంబండ జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. జాతరకు వచ్చే భక్తులు నీటి ఎద్దడికి గురికాకుండా ఉచితంగా వాటల్ బాటిల్స్ పంపిణీ చేశారు. చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఓటు వేసి నరేంద్రమోదీ మరోసారి ప్రధాని అయ్యేందుకు అవకాశం కల్పించాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్యరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల మాజీ సర్పంచ్ జానకీరామ్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు షైపాల్, పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, నాయకులు రామచంద్రయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న డీకే అరుణ

మోదీతోనే దేశ భద్రత సాధ్యం: డీకే అరుణ

కొత్తూర్, ఏప్రిల్ 8 : మోదీతోనే దేశ భద్రత సాధ్యమవుతుందని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. స్థానిక శ్రీలక్ష్మీ బంకెట్ హాల్‌లో సోమవారం రాత్రి నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడుతూ రాబోయే లోక్‌సభ ఎన్నికల దృష్టిలో పెట్టుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే దేశం, రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు. మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం నేర్పాలన్నారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రజలను నట్టేట ముంచిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం నేర్పాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర నాయకులు నాగురావు నమోజి, నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, దేపల్లి అశోక్‌గౌడ్, చెంది మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



చేతి పంపునకు మరమ్మతు చేస్తున్న పంచాయతీ సిబ్బంది

తాగునీటి ఎద్దడికి నివారణకు చర్యలు

కులకచర్ల, ఏప్రిల్ 8: కులకచర్ల గ్రామ పరిధిలో తాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపాదికన చర్యలు తీసుకుంటున్నట్లు కులకచర్ల గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో సోమవారం పాడైన బోర్లకు మరమ్మతులు చేయించారు. గ్రామపరిధిలో ఐదు చేతిపంపులకు మరమ్మతులు చేయించి నీరు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని అన్నీ కాలనీలకు మిషన్ భగీరథ తాగునీటితో పాటు చేతిపంపుల ద్వారా నీరు అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

● ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



ఇఫ్తార్ విందులో మల్‌రెడ్డి, తదితరులు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 8 : రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకోవాలని, అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి ఇబ్రహీంపట్నంలోని నూర్ ఏ మజీద్‌లో ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ విందులో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి



డీఎంకు వినతిపత్రం అందిస్తున్న యువకులు

మహేశ్వరం, ఏప్రిల్ 8 : మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం ఆ గ్రామ యువకులు మహేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకుడు యాదగిరి తదితరులు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా తమ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. తుమ్మలూరుకు వీలైనంత త్వరలో బస్సు సౌకర్యం కల్పిస్తామని డిపో మేనేజర్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. యువకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ప్రారంభం

కేశంపేట, ఏప్రిల్ 8 : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో కేశంపేట మండలం బొదునంపల్లికి సోమవారం ఆర్టీసీ బస్సు వచ్చింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ నాయకులు బస్సుకు పూజచేసి ప్రారంభించారు. అలాగే తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దిద్దెల లక్ష్మమ్మ, నాయకులు పాండు, నాగేశ్వర్, శ్రీధర్‌రెడ్డి, నరసింహ, బాలరాజు, శేఖర్, లింగారెడ్డి, పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించాలి

● రోజుకు రూ.600 ఇవ్వాలి

● మండల అధికారులకు వినతి పత్రాలు

యాచారం, ఏప్రిల్ 8 : ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని, పనులు కల్పించి ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పుష్ప ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి కూలీలను ఆదుకోవాలని కోరుతూ సోమవారం యాచారం ఎంపీడీవో నరేందర్‌రెడ్డికి



ఏపీఓకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు



యాచారం : ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

సంఘం నాయకులతో కలిసి ఆమె వినతిపత్రం ఇచ్చారు. కూలీలకు చెల్లించాల్సిన మూడు నెలల పెండింగ్ బకాయిలు వెంనే ఇవ్వడంతో పాటు ఏటా 200 రోజుల పనిదినాలు కల్పించాలని కోరారు. పని ముట్లకు డబ్బులు ఇవ్వాలని, దూర ప్రాంతాలకు వెళ్లడానికి ప్రయాణ చార్జీలివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూలీలందరికి పేస్లిప్‌లు ఇవ్వాలని, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యకాస నాయకుడు అంజయ్య, ఐద్వా మండల కార్యదర్శి మస్కు అరుణ ఉన్నారు.

షాద్‌నగర్‌రూరల్ : ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఎలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం షాద్‌నగర్ ఇన్‌చార్జి శ్రీనునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూలీలకు సంబంధించిన సమస్యలపై సోమవారం ఏపీఓ అరుణకు వినతి పత్రం అందించారు. కూలీలకు వారం వారం పేస్లిప్పులు ఇవ్వడంతో పాటు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. కార్మికుల కోసం పని ప్రదేశంలో మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందు వల్ల ఉదయం పూటనే పని చేయించాలని చెప్పారు. నేల గట్టిగా ఉంటే తేలిక పాటి పనులు చేయించాలని కోరారు. మెజర్‌మెంట్ ప్రకారం ఎవరి కూలీ డబ్బులు వారికే ఇవ్వాలని తెలిపారు. వ్యకాస నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

● ఎమ్మెల్యే కాలె యాదయ్య



'అంబేడ్కర్'కు పూలమాలు వేస్తున్న యాదయ్య

షాబాద్, ఏప్రిల్ 8 : భారతరత్న డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని, ఆయన ఆశయాలను సాధించి, అడుగుజాడల్లో నడవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో అంబేడ్కర్ వాది జె.బి. రాజు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ చైర్మన్ రజినిసాయిచంద్‌లతో కలిసి ఆయన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ సమాజ స్థాపక కోసం అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా, ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని రచించి అంబేడ్కర్ అందరి మన్ననలను పొందారన్నారు. రాజ్యాంగమిచ్చిన హక్కుతోనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని తెలిపారు. భవిష్యత్తులో జరగబోయే సమస్యలను ముందు చూపుతో ఆలోచించి వాటి పరిష్కారాన్ని రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. అంబేడ్కర్ యువజన సంఘం నాయకులను అభినందించారు. ఎంపీటీసీ సునీత, మాజీ సర్పంచ్ మద్దూరి శకుంతల పాండు, నాయకులు మాస్టర్జీ, వసంతం, తదితరులు ఉన్నారు.

నీటి సమస్యపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



మాట్లాడుతున్న డీఎల్‌పీవో మల్లారెడ్డి

చౌదరిగూడ, ఏప్రిల్ 8 : వేసవిలో గ్రామాల్లో నీటి సమస్యపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఎల్పీవో మల్లారెడ్డి అధికారులను హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకోసం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ పైపులైన్ రిపేర్లు, లీకేజీలు ఉంటే వెంటనే సరి చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల తహసీలార్ జగదీశ్వర్, డిప్యూటీ తహసీల్దార్ అర్షద్, ఎంపీవో విజయ్‌కుమార్ పాల్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ముందు జాగ్రత్తలు

ఆమనగల్లు : ఆమనగల్లు మున్సిపాలిటీలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ వసంత తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎక్కడైనా నీటి సమస్య ఉంటే 9440848425 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఏప్రిల్ 30లోగా ఆస్తి పన్ను చెల్లించి ఐదు శాతం రాయితీ పొందాలని తెలిపారు



కమిషనర్

ఆహార పదార్థాల్లో పురుగు వచ్చిందని హోటల్ ఎదుట కస్టమర్ల ఆందోళన



కిన్నెర గ్రాండ్

శంషాబాద్, ఏప్రిల్ 8 : శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలోని కిన్నెర గ్రాండ్ హోటల్‌లో ఆహారపదార్థాల్లో పురుగు వచ్చిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. దీంతో కస్టమర్లు ఆ హోటల్ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ విషయంపై పలువురు స్థానిక కౌన్సిలర్‌కు సమాచారం అందించగా ఆయన మున్సిపల్ అధికారులను పిలిపించారు. మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య అక్కడికి చేరుకొని హోటల్‌లోని ఆహారపదార్థాలను తనిఖీ చేశారు. వినియోగదారులకు తాజాగా ఉండే ఆహారపదార్థాలనే అందిచాలని హోటల్ నిర్వాహకులకు సూచించారు. ఏదైనా తేడా వస్తే వెంటనే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని వినియోగదారులకు సూచించారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి



సీఎంకు ఉత్తరాలు రాస్తున్న ఉపాధ్యాయులు

ఆదిభట్ల, ఏప్రిల్ 8 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోతున్న టెట్ పరీక్ష నుంచి ఇన్ సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులను మినహాయించాలని పీఆర్టీయూ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు డాక్టర్ పరకాల పరమేష్ అన్నారు. ఆదిభట్ల మున్సిపాల్టీ పరిధిలోని ఉపాధ్యాయులతో సీఎం రేవంత్‌రెడ్డికి సోమవారం ఉత్తరాలు పంపించారు. రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్‌కార్డు ఉద్యమం చేపట్టాలని ఉపాధ్యాయులకు పరమేష్ సూచించారు. మండల ప్రధాన కార్యదర్శి రాజు, నాయకులుమల్లేష్, హరిప్రసాద్, వెంకటేష్, చంద్రశేఖర్, గోవర్ధన్ తదితరులున్నారు. ఆదిభట్లలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఉగాదిని ముందస్తుగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు పరకాల పరమేష్ ఉగాది పచ్చడను విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులకు పంపిణీ చేశారు. తెలుగు సంవత్సరాదిని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.

కృష్ణా వాటర్ పైప్‌లైన్‌కు మరమ్మతులు



మరమ్మతులు చేస్తున్న అధికారులు

యాచారం, ఏప్రిల్ 8 : మండలంలోని నాగార్జున సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిలో తక్కళ్లపల్లి బ్రిడ్జి వద్ద గల జంటనగరాలకు వెళ్లే కృష్ణా తాగునీటి పైప్‌లైన్‌కు రెండు చోట్ల రంధ్రాలు పడి నీళ్లు వృథా అవుతున్న ప్రాంతంతాన్ని మెట్రోవాటర్ వర్క్స్ అధికారులు సోమవారం సందర్శించారు. ఈ నెల 2న 'కృష్ణా పైప్‌లైన్ పగిలి వృథాగా పోతున్న నీరు' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి హైదరాబాద్ మెట్రోవాటర్ వర్క్స్ అధికారులు స్పందించారు. గతంలో మరమ్మతులు చేసినా ఎందుకు లీకవుతుందని అధికారులు ఆరా తీశారు. నగరానికి వెళుతున్న నీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా మరమ్మతు చేస్తున్నారు. రెండు రోజుల పాటు పనులు కొనసాగనున్నట్లు అధికారులు చెప్పారు.

వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి



వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ నిషాంత్‌కుమార్

షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్ 8 : వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి నిషాంత్‌కుమార్ రైతులకు సూచించారు. ఫరూఖ్‌నగర్ మండలం కొండన్నగూడ, మేళ్లగూడ, వెంకన్నగూడ గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించి వరి పైర్లను పరిశీలించారు. వరికి అక్కడక్కడ కాండం తొలుచు పురుగు వస్తుందని తెలిపారు. దాని నివారణకు వరి నాట్లు వేసే సమయంలో ఎకరానికి రెండు నుంచి నాలుగు కిలోల కార్బాప్ హైడ్రో క్లోరైడ్ గుళికలను చల్లాలని సూచించారు. ఏఓ నిషాంత్‌కుమార్, రైతులు ఉన్నారు.

సీఎల్ శ్రీనివాస్‌యాదవ్‌కు ఉగాది పురస్కారం



అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్‌యాదవ్

తలకొండపల్లి, ఏప్రిల్ 8 : తలకొండపల్లి మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్‌యాదవ్‌కు ఉగాది పురస్కారం లభించింది. ఏపీ ఫిలీం ఛాంబర్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా వివిధ రంగాల్లో సేవలందించిన వారికి ఉగాది పురస్కారాలు అందజేస్తారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో సేవలందించినందుకు గాను ఈ ఏడాది తెలంగాణ నుంచి శ్రీనివాస్ యాదవ్‌కు అవార్డు దక్కింది. సోమవారం విజయవాడలో ఆయనకు ఏపీ ఫిలీం ఛాంబర్ అధ్యక్షుడు, ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం ఉగాది పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్‌ను సత్కరించి అభినందించారు. పురస్కారం రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఫిలీం ఛాంబర్ కార్యదర్శి మోహన్‌గౌడ్, ఇంజమూరి మధు, ఈశ్వర్, నిర్మాతలు, పాల్గొన్నారు.

పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలి

శంషాబాద్ రూరల్ ఏప్రిల్ 8 : కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ అన్నారు. మండల పరిధిలోని పాల్మాకులకు చెందిన బీజేపీ యువ మోర్చా మండల కార్యదర్శి దీక్షిత్‌కుమార్, బీజేపీ కార్యకర్తలు, నాయకులు సోమవారం గాంధీభవన్‌లో సురేష్ షెట్కర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. నియోజక వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు పని చేస్తేనే గెలుపు సాధ్యమవుతుందని చెప్పారు. ఆరు గ్యారెంటీలకు ఆకర్శితులై పార్టీలో చేరినట్లు దీక్షిత్‌కుమార్ తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

తలకొండపల్లి, ఏప్రిల్ 8 : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తలకొండపల్లి ఎస్‌ఐ శ్రీకాంత్ అన్నారు. మండల పరిధిలో సైబర్ నేరాలపై ఆయన ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్వెస్టెడ్ ఫ్రాడ్, బెట్టింగ్, సైబర్ నేరాల గురించి చెప్పారు. లోన్, లాటరి, పేరుతో వచ్చే మేసేజ్‌లు సోషల్‌మీడియాలో వచ్చే ప్రకటనలు చూసి ఆశపడి మోసపోవద్దని అన్నారు. సైబర్ మోసానికి గురైనట్లు భావిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి తక్షణమే కాల్ చేయాలని తెలిపారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



'ఇఫ్తార్'లో పాల్గొన్న నాయకులు, ముస్లింలు

షాబాద్, ఏప్రిల్ 8 : మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగర్‌గూడ పీఎస్ఆర్ గార్డెన్‌లో ముస్లింలకు ఆయన ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదరభావానికి ఇఫ్తార్ విందులు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. పీసీసీ కార్యదర్శి రాంరెడ్డి, పీసీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అశ్వక్‌అలీ, డీసీసీ ప్రధానకార్యదర్శులు కుమ్మరి చెన్నయ్య, భార్గవరాం, ఎంపీటీసీలు మల్లేష్, అశోక్, నాయకులు పీసరి వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

కడ్తాల్ : కులం, మతం కంటే మానవత్వం గొప్పదని అన్ని మతాల సారాంశం అదేనని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. సోమవారం రాత్రి కడ్తాల మండల కేంద్రంలో ఎంబీఏ గార్డెన్‌లో రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆ యన పాల్గొని మాట్లాడారు. వైస్ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, జడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేష్‌గుప్తా, శ్రీనివాస్‌యాదవ్, రబ్బానీ, అజ్హర్‌అలీ, జహంగీర్, ఉన్నారు. కాగా రావిచెడ్, న్యాయతాపూర్, సాలార్‌పూర్, చరికొండ, ముద్విన్, ఎక్వాయిపల్లి గ్రామాల్లో ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షుడు సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి సమకూర్చిన ఖర్జూర పండ్లను మజీద్‌లలో ఫౌండేషన్ సభ్యులు ముస్లింలకు పంపిణీ చేశారు. రావిచెడ్ మాజీ సర్పంచ్ విఠలయ్యగౌడ్, రమేశ్‌గౌడ్, జనార్ధన్, శ్రీను, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఆమనగల్లు , ఏప్రిల్ 8 : ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కర్నె శ్రీశైలం ద్వితీయ వర్ధంతిని ఆమగల్లు పట్టణంలో సోమవారం స్థానిక రాజీవ్ కూడలిలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు జీనుకుంట్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహ హాజరై శ్రీశైలం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చేవెళ్ల : ఆరోగ్యం పట్ల ప్రజలందరూ జగ్రత్త వహించాలని మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ పి.వి. సత్యనారాయణ అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 76వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఆసుపత్రి వైద్యులు ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఆసుప్రతి సూపరింటెండ్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, హెచ్‌వోడి రాజేశ్వర్‌రావు, డాక్టర్ ప్రియాంక, జి. బ్రహ్మాచారి, పీఆర్‌వో వినోద్‌రెడ్డి ఉన్నారు.

యాచారం : బీజేవైఎం లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన మండలంలోని తక్కళ్లపల్లికి చెందిన యువ న్యాయవాది పగడాల శ్రీశైలంను సోమవారం రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సామరాజేందర్‌రెడ్డి, న్యాయవాదులు అశోక్, రాధాకృష్ణ, కేరిత్‌కుమారి, తదితరులున్నారు.

ఆమనగల్లు : కడ్తాల మండల కేంద్రంలో గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గంప వెంకటేశ్, లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సందర్శించారు. డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, లయన్స్‌క్లబ్ కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డితో కలిసి అంబలి పంపిణీ చేశారు. ఎంపీటీసీల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆయన సోదరుడు రవీందర్‌రెడ్డిలను మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఓదార్చారు. ఇటీవల వారి తండ్రి నారాయణరెడ్డి ఆకస్మికంగా మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయనతో జడ్పీటీసీ గంప వెంకటేష్‌గుప్త, వైస్ఎంపీపీ ఆనంద్ ఉన్నారు.

చౌదరిగూడ : భవన నిర్మాణాల్లో పని చేస్తున్న కార్మికులందరు ఐకమత్యంతో ఉండాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు బల్వంత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జై శ్రీరామ్ భవన నిర్మాణ అసోషియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు.

చేవెళ్ల : మెపా (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన చామంతి కృష్ణముదిరాజ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయనను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బోట్లపల్లి సంజీవ్‌కుమార్ ముదిరాజ్, గౌవర అధ్యక్షుడు డాక్టర్ బోయిని జగన్ మోహన్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందజేశారు.

ఆమనగల్లు : కల్వకుర్తి నియోజకవర్గంలో ఐక్యత ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ ఫౌండేషన్ సభ్యులు చెప్పారు. మొకురాల గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ నిర్మాణానికి ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మెటీరీయల్‌ను సమకూర్చగా సోమవారం ఫౌండేషన్ సభ్యులు అందజేశారు.

ఆమనగల్లు : పట్టణంలోని ఆమనగల్ గ్రామర్ హైస్కూల్‌లో సోమవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని జే.జే హోలిస్టిక్స్ డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ దంత వైద్యురాలు డాక్టర్ కసిరెడ్డి స్నేహలతారెడ్డి విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

కడ్తాల్ : సమాజ శాంతిని కాంక్షించి ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడువాలని ఎంపీపీ కమ్లీమోత్యనాయక్ అన్నారు. మండలంలోని మైసిగండి శివాలయాన్ని సోమవారం ఆమె సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.



EDUCATION

★ రెగ్యులర్ & డిస్టెన్స్ : డిగ్రీ, PG, B.Tech, డిప్లొమా, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed, B.Ed, B.P.Ed, MBA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. 3 నెలల్లో కోర్స్ పూర్తి. 8866977112, 339 AJH-14265

SERVICES

★ కోర్టు కేసులతో బాధపడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. మీకు న్యాయ సలహాలు ఇస్తాము. అనగా భూతగాదాలు, DVC, Divorce Maintenance, 498-A, Child custody etc.. GLS, L.B.NAGAR, HYD : 7893011777 AJH-002177

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునదేమనగా నా క్లయింట్ గారైన శ్రీ ఎలుగంటి విజయేందర్ రెడ్డి, S/o Late రాంచెంద్రారెడ్డి, వయస్సు 55 సం॥, వృత్తి వ్యవసాయం, నివాసం అనువల్లిగూడెం, మం॥ షాబాద్, జిల్లా రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్రం మరియు ఇతరులు అయినవారు షాబాద్ గ్రామ శివారు మం॥ షాబాద్ శివారులో గల వ్యవసాయ పొలమును ఈ క్రింది వ్యక్తుల నుండి కొనుగోలు చేయుటకు అంగీకరించి, విక్రయ అగ్రిమెంట్ వ్రాసుకుంటున్నాడు. వివరములు.

Sl.No.1		Sl.No.2		Sl.No.3	
గోకరాజు చంద్రశేఖర్ S/o శివరామరాజు, నివాసము – USA,		గోకరాజు నటరాజశేఖర్ S/o శివరామరాజు, నివాసము – USA,		కర్రి ఫణికుమార్ S/o లక్ష్మీనర్సింహా, నివాసము – హైద్రాబాదు	
Sy.No.	Extent A.G.	Sy.No.	Extent A.G.	Sy.No.	Extent A.G.
433/రు/1/1	0-20	432/అ1	0-25	432/అ/3	1-00
434/రు/8	0-05	432	0-25	Total	1-00
432/ఉ/3	1-00	433 అ1	0-10	Pass Book No.5220202173	
432/ ఉ1/1	1-06	Total	1-20	Khata No.5419	
432/ ఉ-2	0-10	Pass Book No.T05220203975			
Total	3-01	Khata No.9612			
Pass Book No.T05220203974					
Khata No.9611					

(మొత్తము విస్తీర్ణము 5 ఎకరముల 21గుంటల పొలము)

పైన తెలిపిన వ్యవసాయ పొలానికి సంబంధించి ఎవ్వరికేని ఎలాంటి అభ్యంతరములు గాని, హక్కులుగాని, వివాదములుగాని, any interest గాని వారి వారసులుగాని, ఇతరములు గాని మరియు పరిసర ప్రాంత రైతుల నుండి గాని ఏమేని పేచీలు ఉన్నచో ఈ తేదినుండి పదిరోజుల్లో వ్రాతపూర్వకంగా గానీ, ప్రత్యక్షంగాగాని, లేక తమ వకీలు ద్వారా గాని తెలియజేయగలరు. ఈ పదిరోజుల్లో ఎలాంటి అభ్యంతరములు లేకుంటే నా క్లయింట్ గారు అట్టి పొలాన్ని అగ్రిమెంటు కుదుర్చుకొని రిజిస్ట్రేషను చేసుకొనగలరు. ఆ తరువాత వచ్చే అభ్యంతరములు చెల్లనేరవు మరియు భవిష్యత్తులో జరుగు క్రిమినల్ సివిల్ కేసులకు మీరే బాధ్యులు అవుతారు. కావున బహిరంగముగా ఇట్టి విషయాన్ని తెలుపనైనది.

సం/- K. MADANMOHAN REDDY, B.Com, LLB, B.Ed., Advocate
H.No.3-173, Laxminarsimha Colony, Shadnagar-509 216, Cell:9394823433